వెంకట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుర్తింపునకు నోచని 'కౌలు'

- రుణ అర్హత కార్డుల జారీలో జాప్యం - కౌలు రైతులకు అందని ప్రయోజనాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కౌలు రైతులు కనీసం గుర్తింపునకు కూడా నోచుకోవడం లేదు. కౌలు రైతులకు అందించాల్సిన రుణ అర్హత కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు కౌలు రైతులకు అందడం లేదు...

వాస్తవ సాగుదారుడైన కౌలు రైతులను ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి నెలకొంది. '2019 పంట సాగుదారు హక్కుచట్టం' తెచ్చి కౌలురైతులకు ప్రభుత్వ సాయం ఏ ఒక్కటీ అందకుండా చేసింది. దీంతో కౌలురైతులు వ్యవసాయ సాగులో తీవ్రంగా నష్టపోతున్నారు. రెండు లక్షల మందికిపైగా కౌలురైతులు ఉమ్మడి జిల్లాలో ఉన్నారు. 2011 భూఅధీకృత సాగుదారుని హక్కు చట్టంతో కౌలు రైతులకు కొన్ని హక్కులు కల్పించారు. భూయజమానితో సంబంధం లేకుండా కౌలుకార్డు జారీచేసి బ్యాంకు రుణాల నుంచి ప్రభుత్వం అందించే ప్రతి సాయం కౌలురైతులకు అందేలా చట్టంలో పేర్కొన్నారు. దీంతో అధికారులు కౌలుకార్డులు ఇవ్వకపోతే రైతుసంఘాల ఆధ్వర్యంలో రైతులు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహించి సాధించుకునేవారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2011 కౌలుచట్టంలో ఏకపక్షంగా మార్పులు చేసేసింది. దాని స్థానంలో 2019 పంట సాగుదారు హక్కుచట్టం తెచ్చింది. ఈ చట్టంలో భూయజమాని అంగీకారం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సి(కౌలుకార్డు) ఇవ్వకూడదని తెలిపింది. సిసిఆర్‌సి కార్డు లేకుంటే బ్యాంకు రుణం నుంచి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతుభరోసాతోపాటు చివరికి ధాన్యం అమ్ముకునే పరిస్థితి కూడా కౌలురైతులకు లేకుండాపోయింది. కౌలుకార్డులు కూడా అరకొరగా మంజూరు చేస్తున్నారు. కార్డులు ఇచ్చినవారికి కూడా బ్యాంకు రుణాలుగాని ప్రభుత్వ సాయం పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొంది.

పట్టించుకునేవారేరీ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70శాతానికిపైగా వ్యవసాయ సాగు కౌలురైతులే చేస్తున్నారు. తమ భూములు కౌలుకిచ్చేసి భూయజమానులంతా వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాస్తవ సాగుదారుడైన కౌలు రైతులకు అందించాల్సిన సాయం మాత్రం సాగుచేయని భూయజమానులకే ప్రభుత్వం అందిస్తోంది. నిబంధనల ప్రకారం పంటరుణం సాగుచేసే రైతుకు అందించాలి. భూయజమానికి పంటేతర రుణం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే బ్యాంకులు కౌలు రైతులకు పంటరుణాలు ఇవ్వడం లేదు. రైతు మిత్ర గ్రూపులకు అరకొరగా రుణాలిచ్చి అవే కౌలురైతులకిచ్చిన రుణాలుగా కాగితాల్లో చూపిస్తున్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన..

ప్రజా నాయకుడు వెంకట్

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పేదల సొంతింటి కల నెరవేర్చిన ప్రజా నాయకుడు టి.వెంకట్ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల తెలిపారు. గురువారం కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని అమీర్ హైదర్ ఖాన్ నగర్, భగత్ సింగ్ నగర్‌లలో వెంకట్ 10వ వర్ధంతి నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, నగర నాయకులు, జెఎమ్‌డి.ఉస్మాన్ బాషలు అధ్యక్షత వహించారు. ఈ సభలకు హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడులు వెంకట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంకట్ జీవితం యువతకు ఆదర్శమని తెలిపారు. ప్రజా కళాకారునిగా, యువజన సంఘం కార్యకర్తగా, వృత్తి సంఘాల నాయకునిగా, సిపిఎం నాయకునిగా అంచెలంచెలుగా ఎదిగారని కొనియాడారు. సమతానగర్, మమతా నగర్, చైతన్య నగర్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, అమీర్ హైదర్ ఖాన్ నగర్ ప్రాంతాల్లో వందలాదిమంది దళిత, బడుగు, బలహీన వర్గాల పేదలకు సొంతింటి కల నెరవేర్చారని తెలిపారు. పాలక పార్టీలు పేదలకు స్థలాలు ఇచ్చే సందర్భంగా, ప్రజా పోరాటాల సందర్భంగా అనేక కేసులు పెట్టినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా పేదల పక్షాన నిలబడిన నాయకుడు వెంకట్ అని కొనియాడారు. నేటి యువత వెంకట్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు అండగా నిలవాలని తెలిపారు. సిపిఎం నగర నాయకులు, వెంకట్ సతీమణి టి.బాలలక్ష్మి, లక్ష్మి, షెహనాజ్, రియాజ్, నరసింహాచారి, అల్లావుద్దీన్, మగ్బుల్ బాషా, చిన్న బాష, శాంతి, గిడ్డయ్య, నాగరాజు, జయన్న పాల్గొన్నారు.

శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

- రాయలసీమ జెఏసి నాయకులు పుల్లయ్య, జనార్ధన్ రెడ్డి
- కలెక్టరేట్ ఎదుట ప్రదర్శన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

శ్రీబాగ్ ఒప్పందాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని రాయలసీమ జెఏసి నాయకులు పుల్లయ్య, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆదిమూలపు సతీష్, వాసుదేవయ్య, నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు నగరంలోని రాజ్‌విహార్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు ర్యాలీ, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రాయలసీమ జెఏసి నాయకులు మాట్లాడారు. కర్నూలు అన్ని విధాలుగా మోసపోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయకుండా అమరావతిలో ఏర్పాటు చేయడం సరైంది కాదని చెప్పారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేస్తూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న ఎస్‌టిబిసి కళాశాలలో చేపట్టిన సీమ గర్జనకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు కోసం సాగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పిపివి.సుబ్బయ్య, యుగంధర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ప్రదర్శనలో పాల్గొన్న జెఏసి నాయకులు

ఎయిడ్స్ నివారణకు అవగాహనే ఔషధం

- కలెక్టర్ కోటేశ్వర రావు - ఘనంగా ఎయిడ్స్ నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్/కలెక్టరేట్

ఎయిడ్స్ నివారణకు అవగాహన ఒక్కటే ఔషధమని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల పాత లెక్చరర్ గ్యాలరీలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణపై కలెక్టర్ పి.కోటేశ్వర రావు, సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ అథారిటీ సిహెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 నుంచి ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించడం ప్రారంభించిందని తెలిపారు. అప్పటి నుంచి ప్రతేడాది డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎయిడ్స్ ముఖ్యంగా హెచ్‌ఐవి సోకిన వ్యక్తి రక్తం ద్వారా, కంటమినేటెడ్ నీడిల్స్, హెచ్‌ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకు సోకుతుందని తెలిపారు. జిల్లాలో ఎయిడ్స్‌ను పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎయిడ్స్ సోకిన వ్యక్తులపై వివక్ష చూపకుండా ప్రతి ఒక్కరూ వారిలో మనోధైర్యాన్ని నింపాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ అథారిటీ సిహెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎయిడ్స్‌లో గణాంకాలు గణనీయంగా తగ్గుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో విజృంభించిన కరోనాను కూడా అవగాహనలు పాటించి కట్టడి చేశామని చెప్పారు. అదే విధంగా ఎయిడ్స్‌ను కూడా అవగాహన సదస్సులతో తగ్గించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఆదివారం ఒక గ్రామాన్ని ఎంచుకొని ఒక గ్రూపు వెళ్లి వారికి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. నేస్తం డిస్ట్రిక్ట్ లెవెల్ పాజిటివ్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవి బాధితులను సమానంగా చూడాలని, సమాజంలో వారిని దూరం పెట్టకుండా ఉండాలని కోరారు. 2006లో పాజిటివ్ నెట్‌వర్క్‌ను జిల్లాలో ఏర్పాటు చేశామని, హెచ్‌ఐవి బాధితులకు ఆసరాగా నిలుస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి రుణాలు కూడా ఇప్పిస్తున్నామన్నారు. సర్జరీలకు సంబంధించి ఆస్పత్రులు అండగా నిలవాలని కలెక్టర్‌ని కోరారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ అక్కడ ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాల విద్యార్థులకు అవకాశం ఇచ్చి హెచ్‌ఐవిని నివారించే ఆలోచనలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ వారి సహకారంతో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ముగ్గురి విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు క్యాష్ ప్రైజ్‌ను కలెక్టర్ పి.కోటేశ్వర రావు అందించారు. అలాగే వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ పి.కోటేశ్వర రావు, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్యలు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కర్నూలు మేయర్ మాట్లాడుతూ... హెచ్‌ఐవి సోకిందంటే ఆత్మహత్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని నివారించవచ్చన్నారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ రామగిడ్డయ్య, డిస్ట్రిక్ట్ టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హైదర్ అలీ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ రామయ్య

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు కొనసాగించాలి

కర్నూలు కార్పొరేషన్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కాజా పాషా, కె.సుధాకరప్పలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 17ను రద్దు చేయాలని, ప్రభుత్వం వాడుకున్న రూ.825 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలని, శాంక్షన్ అయి పెండింగ్లో ఉన్న క్లైమ్‌లకు నిధులు విడుదల చేయాలని, సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని, ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని కోరుతూ గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్మిక శాఖ అధికారి కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఏమాత్రం పట్టించుకోకుండా, వారి సంక్షేమ పథకాలు నిలిపివేసి, సెస్సు డబ్బులను నల్ల జీవోల తీసుకువచ్చి ప్రభుత్వ ఖాతాకు మళ్లించి తీరని ద్రోహం చేస్తుందన్నారు. ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికులు సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నాయకులు అబ్దుల్ దేశాయ్, ఏసు, ఉబేదుల్ రెహమాన్, ఖలీల్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సి.బెళగల్ : మండలంలోని బురాన్‌దొడ్డి విద్యుత్ కేంద్రంలో మరమ్మతుల రిత్యా బురాన్‌దొడ్డి, మారందొడ్డి, బైతోలి, కృష్ణదొడ్డి గ్రామాలకు 10 నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుకుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఉపాధి బిల్లులు ఇచ్చే వరకూ పోరాటం

కర్నూలు హాస్పిటల్ : ఉపాధి పెండింగ్ బిల్లులు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని ఈజీఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, టిడిపి బిసి సెల్ కర్నూల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అన్నారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్టంలో ఒక్క నీరు-చెట్టు పథకం ద్వారా చేసిన పనులకు రావాలసిన మొత్తం రూ. 1277 కోట్లు,కర్నూల్ జిల్లాలోనే రూ. 178 కోట్ల 51 లక్షలు దాకా బిల్లులు అందాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సత్రం రామకృష్ణుడు

సమాజ మార్పునకు కృషి చేయాలి

-డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

వైద్య విద్యార్థులు ఎంతో ఓర్పు, సహనంతో సమాజ మార్పునకు, శ్రేయస్సుకు తమ వంతు కృషిని, వైద్యాన్ని అందించాలని వరంగల్ వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. అశోక్ కుమార్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్‌ఐవిపై చర్మవ్యాధులు విభాగం ఆధ్వర్యంలో విశ్వభారతి వైద్య కళాశాల అధ్యాపకులు అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. హెచ్‌ఐవి సోకిన వారి సంరక్షణలో, నివారణ సంరక్షణలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది త్యాగాలను వివరించారు. ప్రతి ఒక్కరిలో మంచి వ్యక్తిత్వాన్ని, ఆలోచనలు, ఉన్నత విలువలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్వభారతి మెడికల్ కళాశాల చైర్మన్ కాంతారెడ్డి, ప్రిన్సిపాల్, సూపరిం టెండెంట్, అధ్యాపకులు, చర్మవ్యాధులు ప్రొఫెసర్ విభాగాధిపతి డాక్టర్ బి.ఉదయ్ కుమార్, పిజి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, సభ్యులు పాల్గొన్నారు. **తుగ్గలి :** హెచ్‌ఐవికి ప్రస్తుతం అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉన్నాయని సచివాలయం ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి తెలిపారు. తుగ్గలిలోని కెజిబివి పాఠశాలలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్ఒ కవిత, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అశోక్ కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మైనారిటీ స్కాలర్‌షిప్‌లపై నిర్ణయం ఉపసంహరించుకోవాలి : ఆవాజ్

కర్నూలు కార్పొరేషన్ : ఒకటి నుండి 8వ తరగతి వరకు మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను ఆపివేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి ఎస్ఏ.సుభాన్, నగర కార్యదర్శి పి. ఇక్బాల్ హుస్సేన్, నగర నాయకులు ముహమ్మద్ షరీఫ్ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం 9, 10వ తరగతి విద్యార్థులకే పరిమితం చేయడం వల్ల మైనార్టీ విద్యార్థులు విద్యాకు దురమయ్యే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల బిజెపి నిజ స్వరూపం బయటపడిందని తెలిపారు. సచార్ కమిటీ నివేదిక, రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫారసుల తర్వాతే ముస్లిం సమాజానికి ప్రీ, పోస్ట్ మెట్రిక్, మెరిట్ కామ్ మిన్స్ స్కాలర్‌షిప్‌లు మొదలయ్యాయని, దానిని ఇప్పుడు ఆపివేయడం భావ్య కాదన్నారు. తక్షణమే ఆపివేసిన మైనారిటీ స్కాలర్షిప్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

కొళాయి పైపునకు మరమ్మతులు చేపట్టండి

కర్నూలు కార్పొరేషన్ : లక్ష్మీ నగర్ గౌసియా కాంప్లెక్స్ పక్కన శ్రీరామ నగర్-లక్ష్మీనగర్ రోడ్డుపై పగిలిపోయిన మంచినీటి కొళాయి పైపునకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం వార్డు కమిటీ గురువారం ఓ ప్రకటనలో అధికారులను కోరారు. గత వారం రోజుల నుండి నీరు వృధాగా పోతుందని, స్థానికులు ట్యాప్ ఇన్స్పెక్టర్, వాటర్ మ్యాన్‌లకు చెప్పినా పట్టించుకోవడం లేదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

చోరీ బాహాటం చేశాడని బైకుకు నిప్పు పెట్టిన దుండగులు

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోని గుండ్రేవులకు చెందిన కో ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డికి చెందిన మొక్కజొన్న పంట మందులు చోరీ చేసి దాచి పెట్టిన విషయం బహిర్గతం చేశాడని దుండగులు పాలేరు దర్గయ్య బైక్‌కు నిప్పు పెట్టిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సోమవారం జరిగిన చోరీ ఘటనపై ఎస్ఐ పీరయ్య విచారణ చేస్తుండగానే బుధవారం నది అవతల ఒడ్డులో మందులు బయటపడ్డాయి. శ్రీనివాసరెడ్డి పాలేరు దర్గయ్యనే మందులు నది అవతల ఒడ్డున ఉన్నట్లు పోలీసులకు చెప్పాడని దుండగులు ప్లాటినా బైకుకు నిప్పుపెట్టి, ముందు టైర్‌ను విప్పి ఓ పొలంలో పడేసి వెళ్లిపోయారు. బైక్ కాలుతున్న వాసన, పొగను గమనించిన దర్గయ్య ఇంట్లోంచి వచ్చి మంటలను ఆర్పివేశాడు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కైపా పద్మలత

సిసి రోడ్డు, డ్రెయినేజీ నాణ్యతతో నిర్మించండి

కర్నూలు క్రైమ్ : కర్నూలు నగరంలోని 17వ వార్డు ఆదిత్య నగర్‌లో చేపడుతున్న సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ కైపా పద్మలత రెడ్డి అన్నారు. గురువారం ఆమె సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ వయో పరిమితి పెంచాలి

కర్నూలు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర ఏళ్ల తర్వాత విడుదల చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత ఎంపికలో వయోపరిమితితోపాటు పోస్టుల సంఖ్య పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడున్నరేళ్ల ఆలస్యంతో వచ్చిన ప్రకటనతో దాదాపు 1 లక్ష 80 వేల మంది అభ్యర్థులు అనర్హులుగా మారే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వయోపరిమితి 35 ఏళ్లకు పెంచాలని, పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.

తెక్వాండో రాష్ట్ర పోటీల్లో జిల్లాకు పతకాలు

కర్నూలు స్పోర్ట్స్ : ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కర్నూల్ జిల్లా క్రీడాకారులు పలు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం మాజీ రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్, టిజి భరత్‌లు అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ వెంకటేశ్వర్లు, వీరేష్ రావు, లలిత, విజేతలు పాల్గొన్నారు.

పింఛన్ కావాలంటే.. ఆరువేలు ఇవ్వాలంట..

- వృద్ధురాలి ఆవేదన

సి బెళగల్ : వృద్ధాప్య పింఛన్ కావాలంటే రూ.6 వేలు ఇవ్వాలని మండలంలోని గుండ్రేవుల సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సత్యరాజ్ అడిగారని బాధితురాలు లలితమ్మ గురువారం మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త రత్నమయ్య అనారోగ్యంతో మృతి చెందాడని, నాలుగు నెలలుగా సచివాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించు కోవడం లేదని, అడిగిన డబ్బులు ఇవ్వలేదని పేరు నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

బైక్ దొంగలు అరెస్టు : సిఐ

పత్తికొండ : పత్తికొండ పట్టణంలోని పలు చోట్ల చోరీకి గురైన వాహనాలను నిందితుల నుంచి రికవరీ చేశామని పత్తికొండ అర్బన్ సిఐ మురళీమోహన్ తెలిపారు. గురువారం పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం లలితా డాబా సమీపంలో దొంగలు మూకుమ్మడిగా ఉండడంతో రైతుల సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా వాహనాలు దొంగలించామని ఒప్పుకున్నారని చెప్పారు. ఈ నెల 16న చంద్రబాబు పర్యటన సందర్భంగా పత్తికొండ వ్యవసాయ మార్కెట్, స్టేట్ బ్యాంక్ సర్కిల్‌లో 22 వాహనాలను, అనంతపురం, కసాపురం, గుత్తి తదితర ప్రాంతాలలో వాహనాలు దొంగిలించినట్లు నిందితులు తెలిపారని వెల్లడించారు. ముళ్లపొదల్లో దాచిన 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు..

శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

కర్నూల్ కార్పొరేషన్ : విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భావి శాస్త్రవేత్తలు మీరేనని కట్టమంచి రామలింగారెడ్డి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ నమూనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినంద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5న సీమ గర్జనను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

కర్నూలు క్రైమ్ : కర్నూల్ నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఈ నెల 5న నిర్వహించనున్న సీమ గర్జన సభను జయప్రదం చేయాలని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ కోరారు. గురువారం స్టాంటన్‌పురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలుకు న్యాయ రాజధానిగా ప్రకటించారన్నారు. జిల్లా టిడిపి నాయకులు ఒక్కరు కూడా న్యాయ రాజధాని పైన ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 5న జరిగే సీమ గర్జనకు రాయలసీమ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలతో పేదలందరికీ లబ్ధి : ఎమ్మెల్యే

పత్తికొండ : వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలందరికీ లబ్ధి చేకూరుతుందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దేవనబండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ ఫలాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కారం నాగరాజు, సర్పంచులు కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాయకులు నాగరాజు, గాంధీ రెడ్డి, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కె.శ్రీదేవి

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి

- ఐఎంఎ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గోపీనాథ్

ప్రజాశక్తి - ఆదోని

హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐఎంఎ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కూడలిలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌కు మందుల్లేవని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. రక్తం ఎక్కించుకునే సమయంలో హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఒకరు వాడిన సిరంజిను మరొకరు వాడరాదన్నారు. వివాహేతర సంబంధాలు పెట్టుకోరాదని తెలిపారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఐఎంఎ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు డాక్టర్ హరీష్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ ఉషారావు, కిరణ్ కుమార్, ఈసీ మెంబర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పద్మ కుమార్, డాక్టర్ రవి కిరణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, ఛైర్మన్ ప్రసాద్ రావు, ఈసీ మెంబర్స్ ఓం ప్రకాష్, గోవిందరావు పాల్గొన్నారు. అలాగే ఎన్ఎసిఒ, ఎపిఎస్ఎసిఎస్, డిఎపిడబ్ల్యు వారి సహకారంతో ఆర్డీప్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్, మేనేజర్ కె.భాస్కర్ ప్రతాప్, కె.మాలిక్, ప్రిన్సిపల్ కె.మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. హనుమాపురం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాటికల ద్వారా, ప్రసంగాల ద్వారా అవగాన కల్పించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కె.సాగరిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య కరుణ, నవోదయ వైస్ ప్రిన్సిపల్ కె.చందిరన్, ఎకె.బసవరాజ్, ఎం.వెంకటేష్, కె.హరీష్ కుమార్, మీనాచంద్రన్, ఎం.ముంతాజ్, స్టాఫ్ నర్స్ డి.శిరీష పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

ర్యాలీనుద్దేశించి మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నవోదయ విద్యార్థులు

'ఇదేమి ఖర్మ'ను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- టిడిపి ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కోసిగి రూరల్

గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టిడిపి చేపట్టిన 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. గురువారం మండలంలోని దుద్ది గ్రామంలో ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జిలతో సమీక్ష నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ జి.జ్ఞానేశ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తిక్కారెడ్డి హాజరయి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కోరారు. తెలుగు రైతుసంఘం జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, కొండగేని వీరారెడ్డి, సాతనూరు కోసిగయ్య, పంపాపతి, ఐటిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, నాడిగేని మహాదేవ, ఎంపిటిసి రాజు, బెళగల్ రామయ్య, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్, వడ్డే రామయ్య, అగసనూరు అంజి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు లింగన్న

ప్రజాశక్తి - కోసిగి రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు లింగన్న

ఈనెల 8, 9, 10న ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు కె.లింగన్న కోరారు. గురువారం కోసిగిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యకాస రాష్ట్ర మహాసభల సందర్భంగా 8న బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు ఆదివాసి పోరాట నాయకులు బృందాకారత్, వ్యకాస అఖిలభారత అధ్యక్ష, కార్యదర్శులు ఎ.విజయ రాఘవన్, బి.వెంకట్ పాల్గొంటారని చెప్పారు. ఈ బహిరంగ సభలో వేలాదిమంది వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి కె.రాముడు, వ్యకాస నాయకులు నాగేంద్ర, హనుమంతు, ఆదెప్ప పాల్గొన్నారు.

ఎల్లార్తిలో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - హోళగుంద

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి తరిణి

మండంలోని ఎల్లార్తి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. గురువారం ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి తరిణి హజరత్ షేక్షావలీ, సాహెబ్ హజరత్ షాషావలీ సాహెబ్‌ను దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. చిన్న విషయానికి ఆవేశం తెచ్చుకుంటే కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయని చెప్పారు. పిల్లలను బడికి పంపించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఐ జహీర్, న్యాయ వాదులు షేక్షావలీ, రవి, యుగంధర్, యువ నాయకులు దరగప్ప, ఎస్‌కె.గిరి, జెసిబి మంజు, రంగస్వామి పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్ ప్రారంభం

ప్రజాశక్తి - హాలహర్వి

మాట్లాడుతున్న ఎంఇఒ ఈరన్న

మండలంలోని నిట్రవట్టి గ్రామంలో పొదుపు సంఘం ఎల్ల లింగయ్య గ్రూప్ ఆధ్వర్యంలో గురువారం సీజనల్ హాస్టల్‌ను ఎంఇఒ ఈరన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏదేమైనా ఈ గ్రామంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలిపారు. ఏ మండలంలోనూ రెండు సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయలేదన్నారు. నిట్రవట్టి, బిలేహాల్ గ్రామాల్లో ఎక్కువగా తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలస వెళ్తూ చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూసేందుకు ప్రభుత్వం సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసిందని చెప్పారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకు సీజనల్ హాస్టల్ కొనసాగుతుందన్నారు. వలస వెళ్లే తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులను చూసుకోవడానికి విద్య వాలంటీరు, కేర్ టేకర్, వాచ్‌మెన్, వంటమనిషి ఉంటారని తెలిపారు.

మాట్లాడుతున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

5న జరిగే సింహ గర్జనకు తరలిరావాలి

- వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈ నెల 5న కర్నూలులో జరిగే రాయలసీమ సింహ గర్జనకు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి కోరారు. గురువారం ఆయన ఎమ్మెల్యే స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న మూడు రాజధానులు అనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. అన్ని సంఘాల జెఎసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య పాల్గొన్నారు.

11కెవి విద్యుత్ తీగలను మార్చాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దతుంబలం 7వ వార్డు, పెద్దహరివాణం గ్రామంలో 6వ వార్డులో సుమారు 100 ఇళ్లకు ప్రమాదకరమైన 11 కెవి విద్యుత్ తీగలు తొలగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామాల్లో ప్రమాదకరమైన తీగలను కాలనీ ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, మండల కార్యదర్శి కె.లింగన్న, నాయకులు డి.కృష్ణమూర్తి మాట్లాడారు. 11కెవి లైన్ విద్యుత్ తీగల వల్ల ఇప్పటికే ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మరో ఐదుగురు గాయాలతో బయటపడ్డారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. బలాదూరు సుభాన్ ఇంటి మీద పొగ గొట్టాన్ని తాకుతూ తీగలు వెళ్లడం వల్ల వర్షాకాలంలో ఆ ఇంటికి షాక్ వచ్చిందని తెలిపారు. ఆయన ఆ ఇంటిని వదిలిపెట్టి వేరే ఇంట్లో నివాసం ఉంటున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇళ్లను తాకుతూ వెళ్లిన ఆ తీగలను మార్చి 100 ఇళ్ల ప్రజలను ప్రమాదం నుంచి బయటపడేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న నాయకులు

జాగ్రత్తలతో మిరప తెగుళ్ల నివారణ

- మిరప పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రైతులు తగిన జాగ్రత్తలు పాటించి మిరప పంటను ఆశించే తెగుళ్లు, పురుగులను నివారించుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.అరుణ కుమారి, కెవికె బనవాసి కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రమేష్ నాయక్, ఉద్యాన శాస్త్రవేత్త వై.మౌనిక సూచించారు. గురువారం మండలంలోని హువ్వనూరు గ్రామంలో మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మిరప పంటలో గత రెండేళ్ల నుంచి నల్ల తామర ఎక్కువగా ఆశిస్తోందన్నారు. దీనిని పూర్తిగా నివారించలేకున్నా విడతలుగా వేప కషాయం, కొన్ని రకాల మందులను పిచికారి చేయడం వల్ల తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆదోని సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.గిరీష్, ఎఒ పాపిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలి

- ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పాఠశాలలోని బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని ఎస్‌టియు నాయకులు కోరారు. గురువారం పట్టణంలో నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు జిల్లా నాయకులు లోక్య నాయక్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులను బోధనేతర పనులు అయిన ఎలక్షన్ డ్యూటీ, జనగణన విధుల నుంచి దూరం చేస్తూ గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏకోపాధ్యాయ, ఇద్దరు టీచర్లు ఉన్న పాఠశాలల్లో బోధనేతర పనులు చేస్తుండడం వల్ల బోధనకు దూరం అవుతున్నారని చెప్పారు. ఎస్‌టియు జిల్లా కౌన్సిలర్ ప్రహ్లాద, నాయకులు నాగరాజు, రవి, వీరచంద్ర యాదవ్, సుధాకర్, ప్రసాద్, కల్యాణ్, రామయ్య, మారయ్య, విజయ్, భీమరాజు ఉన్నారు.

సంక్షేమ పథకాలను కొనసాగించాలి

- సిఐటియు సీనియర్ నాయకులు

ప్రజాశక్తి - పెద్దకడుబూరు

నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని సిఐటియు సీనియర్ నాయకులు ఈడిగ తిక్కన్న కోరారు. గురువారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వాడుకున్న రూ.825 కోట్లను తిరిగి బోర్డులో జమ చేయాలని కోరారు. మంజూరై పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేయాలని, సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు ఉప్పర ఈరన్న, సిఐటియు సీనియర్ నాయకులు వడ్ల పరమేష్ ఆచారి, సిఐటియు మండల అధ్యక్షులు దేవదాసు, భవన నిర్మాణ కార్మికులు వడ్డే వీరేష్, ఉప్పర వెంకటేష్, జీవరత్నం, చిరంజీవి, సిఐటియు మండల కార్యదర్శి ఆటో ఆంజనేయ, నబీ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని తోవి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న నీటి సమస్య పరిష్కారమయిందని మాజీ సర్పంచి నరసప్ప, పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. గ్రామంలో సుమారు 120 కుటుంబాలకు చిన్న పైపులైను ఉండడంతో తాగునీరందక ఇబ్బందులకు గురయ్యే వారని తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.5 లక్షలు మంజూరు చేశారని చెప్పారు. ఈ నిధులతోపాటు పంచాయతీ నిధులు కలిపి సుమారు రూ.6.5 లక్షలతో కొత్త పైపులైన్ నిర్మాణం చేపట్టి ఆ కుటుంబాలకు తాగునీటి అందించినట్లు తెలిపారు. తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడంతో ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మాట్లాడుతున్న మాజీ సర్పంచి నరసప్ప

In the court of I Additional Junior civil Judge at ADONI
OS. No 227/2020

Between :
Karnataka Bank Ltd, Adoni
By its Branch Manager .... Plaintiff
Versus
B. Gopal and Indiramma ....Defendants

Summons to Defendants

To,
B. Gopal S/o Hanumanthappa
#1-8, Dommaladinne Vg, Kowthalam mdl
K. Indiramma w/o MK Ravindrachari # 1-17, Dommaladinne vg, Kowthalam.

Please take notice that the above plaintif Bank has filed a suit against you for recovery of amount fell due under loan agreement executed by You no; 1 and 2 in favor of Plaintiff-Bank.

You are hereby informed through this publication to make your appearance either in peson or through your counsel on **23.12.2022 at 10.30 am** before this Honorable court and in default of your appearance on the day mentioned herein above the matter will be heard in your absence and determined you as set - exparte.

Given under my hand and the seal of the court this
(By Order of the Court)

P.M. REDDY
Advocate for Plaintiff

In the court of I Additional Junior civil Judge at ADONI
OS. No 155/2021

Between :
Karnataka Bank Ltd, Adoni
By its Branch Manager .... Plaintiff
Versus
B. Dhanunjaya ....Defendants

Summons to Defendants

To,
B. Dhanunjaya, S/o. B. Hanumanthappa,
9-99, Maratgeri Street, Adoni

Please take notice that the above plaintif Bank has filed a suit against you for recovery of amount fell due under loan agreement executed by You in favour of Plaintiff-Bank.

You are hereby informed through this publication to make your appearance either in peson or through your counsel on **14.12.2022 at 10.30 am** before this Honorable court and in default of your appearance on the day mentioned herein above the matter will be heard in your absence and determined you as set - exparte.

Given under my hand and the seal of the court this
(By Order of the Court)

P.M. REDDY
Advocate for Plaintiff

In the court of II Additional Junior civil Judge at ADONI
OS. No 318/2021

Between :
Karnataka Bank Ltd, Adoni
By its Branch Manager .... Plaintiff
Versus
Smt. G. Jyothi ....Defendants

Summons to Defendants

To,
Smt. G. Jyothi, W/o. Yamuna Kumar
26-73, Kowdalpet Street, Adoni.

Please take notice that the above plaintif Bank has filed a suit against you for recovery of amount fell due under loan agreement executed by You in favour of Plaintiff-Bank.

You are hereby informed through this publication to make your appearance either in peson or through your counsel on **21.12.2022 at 10.30 am** before this Honorable court and in default of your appearance on the day mentioned herein above the matter will be heard in your absence and determined you as set - exparte.

Given under my hand and the seal of the court this
(By Order of the Court)

P.M. REDDY
Advocate for Plaintiff

పాము కాటుతో చిన్నారి మృతి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కరివేమల గ్రామంలో పాము కాటుకు గురై చిన్నారి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన చాకలి భారతి, వీరేష్ దంపతుల కుమార్తె సౌజన్య (6) ఇంటి బయట ఆడుకుంటుండగా పాము కాటు వేసింది. వెంటనే చిన్నారిని వైద్యం నిమిత్తం కోడుమూరు ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్నారి తల్లిదండ్రులు ఉపాధి కోసం వలస వెళ్లారు. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో జరిగే ఎస్ఎఫ్ఐ 46వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, జిల్లా నాయకులు అజిత్ కోరారు. గురువారం వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. జిల్లా మహాసభలను విద్యార్థులు భారీఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాము, విజయ్, జిల్లా కమిటీ సభ్యులు సైఫుల్లా, నాయకులు కృపాల్ పాల్గొన్నారు.

కురువలపై చిన్నచూపు ఎందుకు..?

- కురువ సంఘం జిల్లా అధ్యక్షులు ఉరుకుందు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

కురువలపై చిన్న చూపు ఎందుకని కురువ సంఘం జిల్లా అధ్యక్షులు కెటి.ఉరుకుందు ప్రశ్నించారు. గురువారం ఆయన ఎమ్మిగనూరులో కురువ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చెరుకులపాడు రామాంజనేయులును చిత్రహింసలకు గురి చేసి స్వామి భక్తి నిరూపించుకునే పోలీసులకు కనువిప్పు కలగాలని తెలిపారు.

ఆదోనిలో స్వల్పంగా తగ్గిన పత్తి ధర

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం పత్తి ధర క్వింటా రూ.9,089 పలికింది. పత్తి ధర రూ.10 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ.5,469, మధ్య ధర రూ.8,475, గరిష్ట ధర రూ.9,089 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. గురువారం మార్కెట్‌కు 919 (4134 క్వింటాళ్లు) లాట్ల పత్తి వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

డాక్టర్ బీవీకి ధన్యవాదాలు తెలుపుతున్న శంకర్ గౌడ్

నమ్ముకున్న న్యాయం చేస్తాం

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ

- టిడిపి బీసీ సాధికార సమితి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులుగా కలుగొట్ల శంకర్ గౌడ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

టిడిపిని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు రాష్ట్రస్థాయి టిడిపి బీసీ సాధికార సమితి కన్వీనర్లను ప్రకటించారు. టిడిపి బీసీ సాధికార సమితి (ఈడిగ) కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులుగా మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన ఈడిగ శంకర్ గౌడ్‌ను, టిడిపి రాష్ట్ర ఈడిగ సమితి సభ్యులుగా కలుగొట్ల గ్రామానికి చెందిన విజయ్ గౌడ్‌ను నియమించారు. గురువారం వారు డాక్టర్ బీవీని కలిసి తమపై నమ్మకముంచి పదవులను కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కలుగొట్ల గ్రామ నాయకులు కొండన్న గౌడ్, నరసింహులు, నరసన్న గౌడ్, బుడ్డా ఈరన్న, తిమ్మప్ప, చంద్ర పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంలో కప్పట్రాల రైతుకు అవార్డు

వ్యవసాయ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న రంగన్న

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన రైతు రంగన్నకు పండ్లతోటల పెంపకంలో ఉత్తమ ఆదర్శ రైతు అవార్డు దక్కింది. గురువారం తిరుపతి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి ప్రదానం చేశారు. తిరుపతి పట్టణంలో సిట్రస్ రీసెర్చ్ స్టేషన్ ఆవరణలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ సెలబ్రేషన్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నుంచి పండ్ల తోటల పెంపకంలో ఉత్తమ ఆదర్శ రైతుగా అవార్డు అందజేశారు. కప్పట్రాళ్ల గ్రామంలో 20 ఎకరాల్లో చీని పండ్ల తోటను ఆ రైతు సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు.

'కార్మికులకు వేతనాలు పెంచాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు, స్వీపర్లకు వేతనాలు పెంచాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు నాయకులు పద్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని కోరారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు హనుమంతు, మధ్యాహ్న భోజన వర్కర్ హెల్పర్లు నసీమా, లలిత, కవిత, ముంతాజ్ బేగం, వరలక్ష్మి, సుజాత, లక్ష్మి, నాయకులు రాజు, నరసింహ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమాతో పేదలకు ధీమా

ప్రజాశక్తి - కౌతాళం

వైఎస్ఆర్ బీమా పథకం పేద కుటుంబాలకు దీమా అని సర్పంచి పాల్ దినకరన్ పేర్కొన్నారు. గురువారం 8వ వార్డులో నివాసం ఉంటున్న వీరేష్ అనే వ్యక్తి మృతి చెందడంతో నామినీ అయిన ఆయన భార్యకు రూ.10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోతే ఈ పథకం ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. మాజీ సర్పంచి అవతారం, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచి

నాణ్యమైన భోజనం అందించాలి

- తహాశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని తహాశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని నేమకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. రోజూ భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితోనే కలిసి భోజనం చేశారు. భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంట ఏజెన్సీ వారు అందించే భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిల్టర్ మిషన్ చెడిపోయిందని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని వారికి సూచించారు. ఎపిఎం నాగార్జున, ప్రధానోపాధ్యాయులు అబ్రహాం లింకన్, వైసిపి నాయకులు గురుదాసు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహాశీల్దార్

ఉద్యోగుల అరెస్టులు దారుణం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ డిఎ బకాయిలు, మెడికల్ బిల్లులను విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులను అరెస్టు చేయడం దారుణమని ఎఫ్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడారు. తమకు బకాయిలు ఇవ్వాలని కోరుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులపై ముందస్తు నిర్బంధం, అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తెలుగు ఈరన్నకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని కుంభాలనూరు క్యాంపునకు చెందిన తెలుగు ఈరన్నకు వైసిపి నాయకులు అనిల్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ... తెలుగు ఈరన్న అనారోగ్యంతో కర్నూలులోని విశ్వభారతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆస్పత్రి ఖర్చులకుగాను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. స్థానిక నాయకులు శేషరావు, వెంకన్న ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.V.O.P No. 143/2022

యం.లక్ష్మి @ లక్ష్మి మరియు ఇతరులు. ...అర్జీదారులు
-Vs-
జి.మల్లికార్జున వగైరా. ...రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసు

To R-3,
M. ప్రమీల @ ప్రమీల W/o లేట్ M. సుంకన్న @ B.సుంకన్న, వయసు 59 సం.లు, ఇంటి నెం. 44-79-A, ప్రకాశ్ నగర్, కర్నూలు.

పై నెంబరు M.V.O.P లో అర్జీదారురాలైన లక్ష్మి తన భర్త రోడ్డు ప్రమాదములో చనిపోయినందున అమెకు నష్టపరిహారము కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 9-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 9-12-2022

B.V. **రవికాంత రాజు,**
అర్జీదారుల పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు : ఆదోని
O.S.No.4/2021

Between:
1.ఎస్.సంతేకూడ్లూరు పవన్ కుమార్.
2. ఎస్.కె. సాయికిరణ్. ...వాది/పిటీషనరు
V/s
1. బోయ విష్ణు
2. బోయ గోవర్ధన్
3. బోయ కేశప్ప. ...ప్రతివాది/రెస్పాండెంట్

కోర్టు నోటీసు టు బోయ గోవర్ధన్ D2

To
D2-బోయ గోవర్ధన్,
S/o బి.బసప్ప, యడపల్లి గ్రామం,
ఆదోని మండలం, కర్నూలు జిల్లా.

పై తెలిపిన వారి ప్రతివాదులైన (D1, D2 & D3) వారి మీద పై కోర్టు నందు పర్మినెంట్ ఇంక్షన్ దావా వేసి యున్నారు. ప్రతివాదులైన వారికి కోర్టు నుండి సమన్లు పంపినారు. అయితే D2 బోయ గోవర్ధన్ అయిన మీరు కోర్టు వారి సమన్లను తీసుకోనందున కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ యొక్క పేపరు పబ్లికేషన్ ద్వారా పై దావా విషయం తెలియజేయుచున్నాము. మీరు ఈ యొక్క పేపరు ప్రకటన వెలువడిన తర్వాత తేది: 21-12-2022 నాడు ఉదయం 10.30 గుటలకు మీరుకాని, మీ యొక్క న్యాయవాది ద్వారా గాని పై కేసులో ఏమైన ఆక్షేపణలు వున్న యెడల అభ్యంతరములు తెలియజేసుకోవచ్చును, లేనియెడల పై కోర్టువారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

SCHEDULE

Item No.1 is Plaintiff No. 1's share :-
The Agricultural Land is situated within the registration district Kurnool and sub-registration district of Adoni within the limits of Yadavalli village of Adoni Mandal :

Sy. No.	Extent
19A	Ac.0.70cents
Total ::	Ac.0.70cents

Item No.2 is Plaintiff No. 2's share :-
The Agricultural Land is situated within the registration district Kurnool and sub-registration district of Adoni within the limits of Yadavalli village of Adoni Mandal :

Sy.No.	Extent
19A	Ac.0.70cents
19C	Ac.0.03cents
Total ::	Ac.0.73cents

Total Extent:: Ac.1.43cents

Combined Boundaries :-
East Land belongs to Shashiresappa Achari
West Land belongs to Shankarappa
North Vanka
South Land belongs to Venkata Rami Reddy

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది : 21-12-2022

శ్రీ ఎం.వి.లోకేష్ కుమార్,
వాది తరపు న్యాయవాది,
ఆదోని,
ఫోన్: 9440503289

శ్రీశైలంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం దేవస్థానంలోనే సామాన్య ప్రజలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం శ్రీశైల దేవస్థానం ఇఒ కార్యాలయ ప్రాంగణంలో వారు విలేకరులతో మాట్లాడారు. దేవస్థానంలో గత కొంతకాలం నుండి పారిశుధ్య కార్మికులు, చిన్న వ్యాపారస్తులు, శివరాత్రి, ఉగాది, కార్తీక మాసాలలో అనేక విధాలుగా సేవలు అందిస్తున్న వారికి శ్రీశైలంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. 2007లో ఇళ్ల స్థలాలపై సుండిపెంటలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మహిళలు మరణించారని తెలిపారు. ఇటీవల సుండిపెంటలో దేవస్థానం ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాలు, ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. నాటి నుండి నేటి వరకు ఇళ్ల స్థలాల ఊసే లేదన్నారు. శ్రీశైలం దేవస్థానంలో మొట్టమొదటి ప్రాధాన్యత ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు మొదటి ప్రాధాన్యత

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్

చెంచులకు ఇవ్వాలని అన్నారు. జనసంచారం లేని సమయాలలో చెంచులే దేవస్థానానికి దిక్కే అని, చెంచులు దేవస్థానంను చూసేవారని వివరించారు. దేవస్థానంలోని మల్లమ్మ కన్నీరు, మల్లమ్మ తోటలో ఉన్న ఇళ్లకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. గతంలో 2000 మందికి సర్వే చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ప్రతిపాదన కూడా ఉందన్నారు. ఇళ్ల స్థలాలు, మౌలిక వసతులు కల్పించడంలో దేవస్థానం, ప్రభుత్వం ముందుకు వచ్చి కల్పించాలని కోరారు.

గుర్తింపునకు నోచని కౌలు

- రుణ అర్హత కార్డుల జారీలో జాప్యం

- కౌలు రైతులకు అందని ప్రయోజనాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కౌలు రైతులు కనీసం గుర్తింపునకు కూడా నోచుకోవడం లేదు. కౌలు రైతులకు అందించాల్సిన రుణ అర్హత కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు కౌలు రైతులకు అందడం లేదు...

వాస్తవ సాగుదారుడైన కౌలు రైతులను ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి నెలకొంది. '2019 పంట సాగుదారు హక్కుచట్టం' తెచ్చి కౌలురైతులకు ప్రభుత్వ సాయం ఏ ఒక్కటీ అందకుండా చేసింది. దీంతో కౌలురైతులు వ్యవసాయ సాగులో తీవ్రంగా నష్టపోతున్నారు. రెండు లక్షల మందికిపైగా కౌలురైతులు ఉమ్మడి జిల్లాలో ఉన్నారు. 2011 భూఅధీకృత సాగుదారుని హక్కు చట్టంతో కౌలు రైతులకు కొన్ని హక్కులు కల్పించారు. భూయజమానితో సంబంధం లేకుండా కౌలుకార్డు జారీచేసి బ్యాంకు రుణాల నుంచి ప్రభుత్వం అందించే ప్రతి సాయం కౌలురైతులకు అందేలా చట్టంలో పేర్కొన్నారు. దీంతో అధికారులు కౌలుకార్డులు ఇవ్వకపోతే రైతుసంఘాల ఆధ్వర్యంలో రైతులు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహించి సాధించుకునేవారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2011 కౌలుచట్టంలో ఏకపక్షంగా మార్పులు చేసేసింది. దాని స్థానంలో 2019 పంట సాగుదారు హక్కుచట్టం తెచ్చింది. ఈ చట్టంలో భూయజమాని అంగీకారం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సి(కౌలుకార్డు) ఇవ్వకూడదని తెలిపింది. సిసిఆర్‌సి కార్డు లేకుంటే బ్యాంకు రుణం నుంచి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతుభరోసాతోపాటు చివరికి ధాన్యం అమ్ముకునే పరిస్థితి కూడా కౌలురైతులకు లేకుండాపోయింది. కౌలుకార్డులు కూడా అరకొరగా మంజూరు చేస్తున్నారు. కార్డులు ఇచ్చినవారికి కూడా బ్యాంకు రుణాలుగాని ప్రభుత్వ సాయం పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొంది.

పట్టించుకునేవారేరీ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70శాతానికిపైగా వ్యవసాయ సాగు కౌలురైతులే చేస్తున్నారు. తమ భూములు కౌలుకిచ్చేసి భూయజమానులంతా వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాస్తవ సాగుదారుడైన కౌలు రైతులకు అందించాల్సిన సాయం మాత్రం సాగుచేయని భూయజమానులకే ప్రభుత్వం అందిస్తోంది. నిబంధనల ప్రకారం పంటరుణం సాగుచేసే రైతుకు అందించాలి. భూయజమానికి పంటేతర రుణం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే బ్యాంకులు కౌలు రైతులకు పంటరుణాలు ఇవ్వడం లేదు. రైతు మిత్ర గ్రూపులకు అరకొరగా రుణాలిచ్చి అవే కౌలురైతులకిచ్చిన రుణాలుగా కాగితాల్లో చూపిస్తున్నారు.

ప్రమాదం అంచున అవుకు జలాశయం

- కట్టలపై ఏపుగా పెరిగిన చెట్లు - నిధులు లేవంటున్న అధికారులు

ప్రజాశక్తి - అవుకు

అవుకు రిజర్వాయర్‌ను కంటికి రెప్పలా కాపా డాల్సిన అవుకు ఎస్ఆర్‌బిసి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంతో రిజర్వాయర్ కట్టలపై ఏపుగా చెట్లు పెరిగి కట్టలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. రిజర్వాయర్ కట్టలపై ఎప్పటిక ప్పుడు అధికారులు పర్యవేక్షిం చాల్సి ఉండగా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చెట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపుగా పెరిగిన చెట్లు మొదల్లో రిజర్వాయర్ కట్టల్లోకి చుచ్చుకుపోవడం తో రివిట్మెంమెంట్‌కు ఉన్న రాళ్లు కూడా కదిలిపోతున్నాయి. ఈ విషయంపై ఎస్ఆర్‌బిసి అధికారులను వివరణ కోరగా చెట్లు పెరిగిన మాట వాస్తవమేనని, ఎలాంటి నిధులు అందకపోవడంతో ఏ పనులు కూడా చేయలేకపోతున్నామని అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా రిజర్వాయర్‌కు ఏదైనా ప్రమాదం జరిగితే అవుకు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు సైతం నీటిమంపుకు గురవుతాయని అని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అవుకు రిజర్వాయర్‌పై శ్రద్ధ చూపి రిజర్వాయర్ కట్టలను బాగు చేసి ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పెరిగిన చెట్ల వల్ల కదిలిన రివిట్మెంట్

ఏపుగా పెరిగిన చెట్లు

బలంగా పెరిగిన చెట్లు

రహదారుల అభివృద్ధితో స్థిరాస్తుల విలువ పెంపు

- భూ పంపిణీ ద్వారా జీవితానికి భరోసా

- పక్కడ్బందీగా భూ పంపిణీ : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

గ్రామాల చుట్టూ రహదారుల అభివృద్ధితో స్థిరాస్తుల విలువలు నాలుగింతలు పెరుగుతాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పలు అభివృద్ధి పనులను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు ముందుగా కర్నూలు రహదారిలోని అయ్యలచెరువులో నిర్మించిన మహాత్మ జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ స్కూల్, కళాశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం అయ్యలచెరువు నుండి కొలుములపల్లె మీదుగా బలపాలపల్లి వరకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రూ. 5 కోట్ల 32 లక్షలతో నిర్మించిన రోడ్డుపై పాదయాత్ర చేపట్టారు. తొమ్మిది కిలోమీటర్లు పాదయాత్ర చేసి భూపాల్‌పల్లి చేరుకున్న మంత్రి రోడ్డును ప్రారంభించారు.

అనంతరం జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలపాలపల్లి గ్రామానికి కర్నూలు రహదారి నుండి రోడ్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామానికి అతి సమీపంలో నేషనల్ హైవే రోడ్డు బహుశా దేశంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలోనే ప్రారంభమై ముగిసిన ఏకైక హైవే 340 కాబోతుందని తెలిపారు. కులుమల్లపల్లె పంచాయతీలో 295 ఎకరాల భూమిని 70 మంది ఇతర ప్రాంతాల వ్యక్తులు దొంగతనంగా నమోదు చేయించుకున్నారని చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించిన అనంతరం పేదలకు పక్కాగా భూ పంపిణీ జరగాలని నిర్ణయం తీసుకొని అందుకు తగిన భూహక్కు పత్రాలను నేడు పంపిణీ చేసినట్లు

భూ హక్కు పత్రాలను అందజేస్తున్న మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ రెడ్డి, చిత్రంలో అధికారులు, నాయకులు

తెలిపారు. ఇందులో 129 మంది పేద ప్రజలకు 153 ఎకరాల 70 సెంట్లు భూమిని పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు చేసిన విధంగా కాకుండా ప్రతి విషయాన్ని ప్రణాళిక బద్ధంగా చేస్తున్నట్లు చెప్పారు. గత వంద సంవత్సరాల నుండి తమ కుటుంబంపై పెట్టిన విశ్వాసాన్ని కొనసాగింపుగా చెప్పింది చేస్తూ అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కేవలం మాటలతో ఓట్లు వేయించుకొని వెళ్లిపోయే వారిని నమ్మవద్దని, మనకోసం, అభివృద్ధికి పని చేసే ప్రభుత్వాలనే ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటరెడ్డి, డిఇఒ అనురాధ, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, జడ్పిటిసి శివలక్ష్మి, బలపాలపల్లి సర్పంచి చిన్నమద్దమ్మ, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగస్వామి, వైసిపి నాయకులు, ఎంపిడిఒ వెంకన్న, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైల క్షేత్రంలో సరిహద్దు సర్వే పనులు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్ర పరిధి సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించేందుకు చేపట్టిన సర్వే పనులను ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్నలు గురువారం పరిశీలించారు. శ్రీశైల దేవస్థానం, అటవీశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలు సంయుక్తంగా క్షేత్ర పరిధి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం ప్రాంతాలలో సర్వే చేపట్టాయి. అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శిఖరేశ్వరం సిసి రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటాలి : సుందరీకరణ పనుల్లో భాగంగా శిఖరేశ్వరం సిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని ఉద్యానవన విభాగ అధికారులను ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. మెట్ల మార్గంలో మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు. పుష్కరిణిలో పూడికతీతను ఎప్పటికప్పుడు చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సిబ్బందికి సూచించారు.

అండగా ఉంటాను : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఇల్లు, షాప్‌ల బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంకాలం నంద్యాల పట్టణంలోని బైరమల్ వీధిలో సప్తగిరు ప్లాస్టిక్ షాపులో షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో రెండు షాపులు ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన తెలుసుకొని గురువారం వారి కుటుంబాలను శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పరామర్శించారు. ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా వారికి న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రీసర్వే పనులు త్వరగా పూర్తి చేయండి

భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం కింద పెండింగ్ లో వున్న గ్రామాల్లో రీసర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భూపరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథక రీ సర్వే పనులు, మ్యుటేషన్స్ దరఖాస్తుల పరిశీలనపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం కింద పెండింగ్‌లో వున్న గ్రామాల్లో రీసర్వే పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లను సూచించారు. అలాగే రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూ హక్కు పత్రాలను పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 10వ తేదీలోగా ఏదో ఒక రోజు తహసీల్దార్‌లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది అందరూ కూడా క్షేత్రస్థాయిలో వుండి ప్యూరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంచాలి : డిఇఒ

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని తమ్మరాజు పల్లె, పిన్నాపురం, పాణ్యంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలను జిల్లా విద్యాధికారి అనురాధ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల చదువు సామర్థ్యాలను పరిశిలించారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పిల్లలతో పాటు భోజనాన్ని రుచి చూశారు. జగనన్న విద్యా కానుక, గోరుముద్ద మొదలైన అంశాలపై ప్రధాన ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు. జిల్లా విద్యాధికారితో పాటు మండల విద్యాధికారి కోటయ్య నాయక్, ఎంఆర్‌సిలు శ్రీహరి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. సుగాలిమెట్ట గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ స్కూల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు బత్తిని ప్రతాప్ డిఇఒకి వినతిపత్రం అందజేశారు.

రికార్డులను పరిశీలిస్తున్న డిఇఒ అనురాధ

ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజలు ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి సాయిబాబా నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా వైద్యఅధికారి వెంకటరమణ, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి బాలాజీ, సూపరింటెండెంట్ ప్రసాద రావు, డిసిహెచ్ ఎస్ జఫరుల్లా, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఎఆర్‌టి నోడల్ అధికారి శ్రీనివాసులు, నంద్యాల, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, ఎఆర్‌టి, ఐ.సి.టి.సి, టిబి, లెప్రసీ,ఎన్ జిఒ బర్డ్స్ సిబ్బంది, కళాశాల, ఎన్‌సీసీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఎంసిహెచ్ హాల్‌లో సమావేశము ఏర్పాటు చేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి, రక్తదానము, చేసినవారికి, హెచ్.ఐ.వి. సిబ్బందికి, ప్రశంసపత్రాలు, మెమొంటోలు అందజేశారు. **ఐఎంఏ**

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో .. నంద్యాల : ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్లో ఎయిడ్స్, వివిధ అంశాలపై మహిళా వైద్యులు అవగాహన కల్పించి, పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలు, మందులు పంపిణీ చేశారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నర్మద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నర్మద మాట్లాడుతూ వైద్య మహిళా విభాగం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను తరచు అవసరం ఉన్న చోట నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల వైద్య మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ మాధవి, మిషన్ పింక్ హెల్త్ నంద్యాల విభాగ కార్యదర్శి డాక్టర్ నెరవాటి అరుణ్ కుమారి, అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల విభాగ కార్యదర్శి డాక్టర్ హరిత, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైద్యాధికారులు ఇమ్రాన్, అంజలిలు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్దమకానం వీధిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్ రామ లింగారెడ్డి, మనోహర్,సిఈఆర్‌డిఎస్ టిఐ వర్ధనాచారి,సభ్యులు విజయ లక్ష్మి, సుభద్ర పాల్గొన్నారు.

తరువాయి 6వ పేజీలో..

చెంచు గిరిజనులకు

ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండలంలోని చెంచుగూడెంలో ఉపాధి పనులు చేసిన గిరిజనులకు 8 నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు, మండల కార్యదర్శి నరసింహ నాయక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.రామదాసు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయం ముందు గిరిజనులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం చెంచుగూడెంలో 22 మందికి, ఇందిరేశ్వరం చుంచుగూడెంలో 40 మందికి, బైర్లుటి చెంచుగూడెం లో 70 మందికి, రుద్రకోడు చెంచుగూడెంలో 15 మందికి రెండు నుండి నాలుగు వారాలు చేసిన పనులకు బిల్లులు రాక అర్ధాకలితో అలమటిస్తుంటే ఉపాధి అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. సంబంధిత అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని చెంచు గిరిజనులకు వెంటనే ఉపాధి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో మోహన్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యకాసం మండల అధ్యక్షులు జి స్వాములు, నాయకులు పుల్లన్న, శివమ్మ, మూగన్న, వెంకటమ్మ, గంగమ్మ, లింగమ్మ, గురువమ్మ, చిన్నక్క, ఈదమ్మ, లక్ష్మీదేవి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు రద్దు ఆలోచన విరమించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూర్

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును రద్దు చేయాలని ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, ఇస్మాయిల్, జిల్లా సహాయ కార్యదర్శి సురేంద్రలు డిమాండ్‌చేశారు. గురువారం పట్టణంలోని లేబర్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయవద్దని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వ్యవసాయంలో వచ్చే ఉపాధి కుటుంబ పోషణకు సరిపోక చదివిన చదువులకు ఉపాధి దొరకక లక్షలాది మంది రాష్ట్రంలో భవనిర్మాణ రంగంలో ఉపాధి పొందుతున్నారన్నారు. వైయస్సార్ బీమా పథకం అమలుకు వెల్ఫేర్ బోర్డు నిధుల నుంచి చెల్లించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక ఆలోచనలను విరమించుకో వాలన్నారు. క్లైమ్‌లకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గణపతి, భాస్కర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ అధికారికి వినితిపత్రం అందిస్తున్న నాయకులు

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి : వ్యకాసం

ప్రజాశక్తి - నందికొట్కూర్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగే ఎపి వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు కోరారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో మహాసభ గోడపత్రికలను ఆయన జిల్లా నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు కె.భాస్కర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు, టిడిపి మైనార్టీ నాయకుడు షకీల్ అహ్మద్, మహిళా సంఘం నాయకురాలు ఎస్.బీబీలతో కలిసి విడుదల చేశారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం. నాగేశ్వర రావు, తదితరులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని ప్రతి పేదవాడికి భూమి పంచాలని, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, కూలీలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ రూ. 5 వేలు పెంచాలని, రేషన్ షాపులో నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తదితర డిమాండ్స్‌పై మహాసభలో చర్చించి రాబోయే మూడేళ్లలో ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు వేణుగోపాల్, నాగరాజు, సిఐటియు నాయకులు గోపాలకృష్ణ, ఆర్ జయ, మహిళా సంఘం నాయకులు నూర్జహాన్, టిడిపి నాయకులు నిమ్మకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : ఈనెల 8, 9, 10వ తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి ఆర్. ఈశ్వరయ్య, మండల కార్యదర్శి ఎన్.హైమావతి పేర్కొన్నారు. గురువారం బేతంచెర్ల వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం నందు మండల నాయకులు ఈ.అర్జున్ ఆధ్వర్యంలో మహా సభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా సభలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏ విజయ రాఘవ, బి వెంకట్‌లు హాజరవుతున్నారన్నారు. వై ఎల్ల స్వామి, ఏ. లక్ష్మీదేవి, రేష్మ, రంజాబి, దస్తగీరమ్మ మాబీ,పెద్ద మహబూబ్ బి, బి .మాధవి ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా నాయకుడు పి దావీదు పేర్కొన్నారు. మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. వ్యకాసం అధ్యక్షుడు బోడి పుల్లయ్య, జీవయ్య, మద్దిలేటి రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు చైతన్యంతో ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీ సా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వం మహిళల కోసం అనేక చట్టాలు చేస్తోందని, మహిళలు చైతన్యంతో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీ సా పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారం కార్యక్రమంలో భాగంగా పొదుపు గ్రూపులో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీ సా, మున్సిపల్ కమిషనర్ సి రవి చంద్రారెడ్డి, మెప్మా పిడి ఆర్. వెంకటలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాబున్నీ సా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ చట్టం తెచ్చిందన్నారు. అత్త కోడలు శత్రువుగా మారుతున్నారని, గ్రహించకు గురవుతున్నారని ఇంటికి వచ్చిన కోడల్ని అత్త ఇబ్బంది పెడుతుందని, ఆ అత్త కూడా ఓ ఇంటి కోడలనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటికీ లింగ వివక్ష కొనసాగుతుందని, దాని అరికట్టాలన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను డిఇ పరిశీలన

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపాన చేపడుతున్న ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను డిఇ సుదర్శన్‌బాబు, ఎఇ స్వామిరెడ్డిలు గురువారం పరిశీలించారు. కొలతల ప్రకారం నిర్మాణం చేడుతున్నారా లేదా అని డిఇ, ఎఇలు కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను చేపట్టాలన్నారు. అవినీతికి తావులేకుండా నాణ్యతతో పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు

ఇబ్బందులు లేకుండా చూడండి

- మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

త్వరలో లబ్ధిదారులకు అందించనున్న టిడ్కో ఇండ్ల నిర్మాణాల్లో లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి సమంత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ టిడ్కో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలసి ఎస్ ఆర్‌బిసి ఏపీ టిడ్కో దగ్గర నిర్మాణములో ఉన్న రోడ్లను, ఇళ్లను పరిశీలిం చారు. త్వరలో హ్యాండింగ్ ఓవర్ చేయనున్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి అక్కడ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. కమిషనర్ వెంటా మునిసిపల్ ఇంజనీర్ రమణమూర్తి, డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, టిడ్కో సిబ్బంది తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ సాదిక్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్ క్రీడాకారులు

రాయలసీమ జోన్ స్థాయికి డోన్ కబడ్డీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - డోన్

జగనన్న క్రీడల సంబరాల కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో డోన్ నియోజకవర్గ జట్టు విజేతగా నిలిచి, రాయలసీమ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 5 తేదీ నుంచి చిత్తూరు జిల్లా నగరిలో జరిగే రాయలసీమ జోన్ స్థాయి కబడ్డీ పోటీలలో డోన్ జట్టు పాల్గొననుంది. ఈ సందర్భంగా గురువారం నాడు విజేతగా నిలిచిన కబడ్డీ జట్టును మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఓఎస్ డి విష్ణువర్ధన్ రెడ్డి లు అభినందించారు. ఆట విధానం కబడ్డీ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులు స్పాన్సర్ చేసిన కౌన్సిలర్ సాదిక్‌ను సన్మానించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సాదిక్ అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్మన్ రాజేష్ ప్రశంసించారు. చిత్తూరు జిల్లా నగరిలో జరిగే పోటీలలో పాల్గొంటున్న డోన్ నియోజకవర్గ కబడ్డీ జట్టుకు అన్ని వసతులు కల్పించేందుకు సాదిక్ ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్,శేఖర్,దాస్,అశోక్, నగేష్ ,నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

మహబూబ్ బాష మృతి పార్టీకి తీరని లోటు : మండలి విప్

ప్రజాశక్తి - చాగలమర్రి

నివాళులు అర్పిస్తున్న మండలి విప్

చాగలమర్రి పట్టణం లోని వైసిపి సీనియర్ నాయకులు మహబూబ్ బాష (68) మృతి పార్టీకి తీరని లోటని మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మహబూబ్ బాష అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ బాష పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిపి వీరభద్రుడు,వైస్ ఎంపిపి ముల్లా రఫీ,ఎంపిటిసి ఫయాజ్,వైసిపి నాయకులు కరిముల్లా, ఖాదర్ బాష, అబ్దుల్లా, షబ్బీర్,బబ్లూ,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్

ప్రజాశక్తి - బనగానపల్లె

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్,రామక్రిష్ణ రెడ్డి లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, ముజీబ్, జైను, బేగ్ అరఫత్, మున్ను బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని ప్రోగ్రెస్ స్టూడెంట్ యూనియన్ విద్యార్థి సంఘం నాయకులు పత్తూరు చెన్నయ్య డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల వసతి గృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలిపారు. యువజన నాయకులు కళ్యాణ ఓబులేసు ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం దగ్గర ఉపాధి హామీ పనులపై బహిరంగ ప్రజావేదిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 15, 16వ సామాజిక తనిఖీకి సంబంధించి నవంబర్ 24 నుంచి 29 వరకు 20 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి అందులో వివిధ శాఖలకు సంబంధించిన వచ్చినటువంటి వివరాలు సంబంధించి బహిరంగ చర్చ వేదికలో చర్చించారు. అన్ని శాఖలకు సంబంధించి రూ ఒక లక్ష15 రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే వివిధ శాఖలకు సంబంధించి చేపట్టిన పనులకు రూ 2 కోట్లకు రికార్డులు ఇవ్వనందున స్పెషల్ ఆడిట్ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఉపాధి పిడి, రామచంద్రారెడ్డి అడిషనల్ పీడీ సలీం బాష, ఏపీడి సాంబశివరావు, ఎంపీడీవో మధుసూదన రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీపీ బాలస్వామి పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం పంచాయతీలోని పలు కాలనీలలో కొత్త విద్యుత్ లైట్లు ఏర్పాటుచేసి పాత విద్యుత్తు లైట్లను రిపేరు చేయించడం జరిగిందని సర్పంచ్ బైరి విజయలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె స్థానిక పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి నాయకుడు బైరీ బ్రహ్మం పర్యవేక్షణలో గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ, మెయిన్ రోడ్, తెలుగు పేట, బొరుగులపేట పలు వీధులలో సుమారు 50 లైట్లు రిపేర్ చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణాలు, త్రాగునీరు, వీధిలైట్ల ఏర్పాటు. తదితర కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు.

లింగ వివక్షను అరికట్టాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

లింగ వివక్షను అరికట్టాలని, పిల్లల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదా బేగం అన్నారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుడు కోటయ్య అధ్యక్షతన బాలల- హక్కులు, బాధ్యతలు,చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్ళిళ్ళు చేస్తే చట్ట రీత్యా నేరమన్నారు. పిల్లల హక్కులు బాధ్యతలు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మురళికృష్ణ, సంజీవరెడ్డి, మధుసూదనరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రసన్న, శ్రీలక్ష్మిధరణి,సునంద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** లింగ వివక్షపై అవగాహన కార్యక్రమాన్ని వెలుగు సీసీ మహేశ్వరి, మహిళా వివోఏ రవణమ్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహిళలతో మానవహారం నిర్వహించారు. సమావేశంలో వివోఏ శివలీల పొదుపు మహిళలు పాల్గొన్నారు. **మిడుతూరు :** మండలంలోని జలకనూరు గ్రామంలో లింగ సమానత్వ కార్యక్రమాన్ని సర్పంచ్ కురువ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి హసీనా, వెలుగు సీసీ, మహిళా పోలీస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. మహిళలు, బుక్ కీపర్స్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శిరివెళ్ల : లింగ వివక్షకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'ఇదేం ఖర్మ' ను విజయవంతం చేయండి : టిడిపి

ప్రజాశక్తి - డోన్

టిడిపి పట్టణ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు

టిడిపి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో శుక్రవారం చేపడుతున్న రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షులు సిఎం శ్రీనివాసులు గురువారం తెలిపారు. టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పట్టణంలోని తారకరామ నగర్ నుండి వెంకటాపురం వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డోన్, ప్యాపిలి, బేతంచర్ల మండలాల్లోని పట్టణాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని టిడిపి కార్యాలయం దగ్గరకు రావాలని ఆయన కోరారు. **పాములపాడు :** మండలంలోని వాడాల గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' గోడపత్రికను టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మండల అధ్యక్షులు చెల్లె హరినాథ్ రెడ్డి, మండల నాయకులు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, శివశంకర స్వామి, జనార్ధన్ రెడ్డిలు గురువారం విడుదల చేశారు. అనంతరం వారు ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగం, నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు, కోతలు, కల్తీ మద్యం, కుంటుపడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, అవినీతి, మహిళల భద్రత, దుర్భరమైన రోడ్లు, తాగునీరు, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధరలు, రాజధాని రాజకీయాలు, నిలకడలేని పాలన తదితర అంశాలు సామాన్య ప్రజలకు మోయలేని భారంగా, ఇదేమి కర్మ రాష్ట్రానికి, పట్టిన పీడ అని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి నేతలు

నల్లమల అడవులపై టీవీ ద్వారా అవగాహన

ప్రజాశక్తి - రుద్రవరం

నల్లమల అడవుల ప్రాముఖ్యతపై టీవీ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. గురువారం మండలంలోని అప్పనపల్లె, గోనం పల్లె ,పందిర్లపల్లె, గ్రామాలతోపాటు రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్లకూడలిలో టీవి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు మాట్లాడుతూ నంద్యాల డిఎఫ్ ఓ ఆదేశాల మేరకు రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని రుద్రవరం, అహెూబిలం, చాగలమర్రి, తోపాటు పలు గ్రామాలలో వాహనంలో టీవీ ద్వారా నల్లమల అడవుల్లో ఉన్నటువంటి వక్ష సంపద, వన్నె ప్రాణులు, పుణ్యక్షేత్రాలు వాటి ప్రాముఖ్యత, ఎర్రచందనం సంపద, అడవులను ఎలా కాపాడుకోవాలి, వన్నె ప్రాణులను ఎలా సంరక్షించుకోవాలి, అగ్నిప్రమాదం నుండి అడవులను ఎలా కాపాడుకోవాలి, అడవులు అంతరించిపోకుండా ప్రజలు చేయవలసిన కార్యక్రమాలు, తదితరు అంశాలపై టీవీలో పాటలు, నాటికలు, వ్యాఖ్యానము, తదితర అంశాలను టీవీలో ప్రసారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం ఫారెస్ట్ సెక్షన్ అధికారి నాగరాజు, ఫారెస్టర్ పెద్దన్న, బీట్ ఆఫీసర్లు నరసింహారెడ్డి, సురేంద్ర గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

టివి ద్వారా అవగాహన కల్పిస్తున్న రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, సిబ్బంది

ఐక్య ఉద్యమాలకు సిద్ధంకండి : సిఐటియు

ప్రజాశక్తి - పాములపాడు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అన్నారు. పాములపాడులో సిఐటియు మండల 2వ మహాసభ నాయకులు మేకల రాజు అధ్యక్షతన జరిగింది. మహాసభకు రైతు సంఘం సీనియర్ నాయకులు బి.రామేశ్వరరావు హాజరై జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఏ.రణ ధీర్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి టి. వెంకటేశ్వరరావు, వ్యకాసం మండల అధ్యక్షులు ఎస్ఆర్.రమణలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, పెరిగిన ధరలను అదుపు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా పోరాటాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇచ్చి పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ వెంగమ్మ, జ్యోతి, ఆటో యూనియన్ నాయకులు పరమేష్, విఆర్ఏ సంఘం నాయకులు పరమేష్, స్వచ్ఛ భారత్ కార్మికులు నాగన్న, శివలింగం, చంద్ర, విఓఏ సంఘం నాయకులు రామ్ గోపాల్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు ఏసురత్నం

ఆత్మకూర్‌లో..

పాములపాడులో

పాణ్యం : శాంతి రామ్ కళాశాలలో..

ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం : డిఎంహెచ్ఓ

5వ పేజీ తరువాయి..

బనగానపల్లె : ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ఎన్ .ఎస్ .ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కౌసల్య దేవి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ .స్వర్ణ లతదేవి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం నేతత్వంలో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ .ఎస్ .ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కౌసల్య దేవి, న్యాయవాది ఎం రఘురామిరెడ్డి మాట్లాడారు. **రుద్రవరం :** ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రావణి తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చైతన్య రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీ నాగేశ్వరి, సూపర్వైజర్ యోగేశ్వరయ్య, ఎంపీహెచ్వో నాగప్రసాద్, హెల్త్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **పాణ్యం :** శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూధన్ శెట్టి,ఫార్మసీ విద్యార్థినిలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** సమానత్వమే ఎయిడ్స్ నివారణకు మార్గమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సుజాత అన్నారు. ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ వర్ధన్ ఆచారి, ఐసిటిసి కౌన్సిలర్ దేవకుమారి, సేర్డ్ సిబ్బంది సుబ్బమ్మ,కంబన్న, సరీఫున్, ఈశ్వరమ్మ, మాధవిలు అవగాహన కల్పించారు. **పాములపాడు :** పాములపాడులో మేరీబా టార్గెట్ ఇంటర్వెన్షన్ సంస్థ, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ఏఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె. వెంకటసుబ్బమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ప్రధాన బస్టాండ్ సెంటర్‌కు చేరుకని మానవహారం నిర్వహించారు. మండల వైద్యాధికారి నాగలక్ష్మి దేవి, సేవా భారతి అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలీ, మేరీబా టిఐ సంస్థ అవుట్ రిచ్ వర్కర్ రాజు, ఏఎన్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పిడి దేవానంద్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, హెల్త్ సూపర్వైజర్లు ఝాన్సీ, చెరకు రవికుమార్, సిహెచ్‌వోలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాణిశ్రీ , జలదుర్గంలో ఇంతియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్ర గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, గంగాదేవి, మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** హెచ్‌ఐవిపై ప్రజలలో మరింత పెద్ద ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని మేరీబా స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయవాదులు శ్రీధర్, బలరాం నాయక్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జిల్ ఫికర్ కాన్, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆత్మకూరు మండల పిహెచ్సిల వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్వైజర్లు ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే పట్టణంలోని మలేరియా కేంద్రంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఏం.ఏ.రషీద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. **శిరివెళ్ల :** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ డే దినోత్సవం నిర్వహించారు. **బేతంచెర్ల :** పట్టణంలోని గౌరిపేటలోని ఆరోగ్యం ఉపకేంద్రం నందు హెల్త్ సూపర్వైజర్ జ్యోతి అధ్యక్షతన ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

మహానంది : మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు అంబమ్మ తెలిపారు. హ్యాండ్ బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో 8వ తరగతి విద్యార్థి హరిప్రసాద్, 6వ తరగతి విద్యార్థి కార్తిక్, అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి ఈదన్న, 10వ తరగతి విద్యార్థి సుమంత్ ఎంపికయ్యారు. ఇటీవల నంద్యాలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డాక్టర్ వైయస్సార్ గ్రామీణ హెల్త్ క్లినిక్‌లు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని వైద్యులు శృతి తెలిపారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో గ్రామీణ హెల్త్ క్లినిక్‌లో ఆమె పలువురికి వైద్య పరీక్షలు, చికిత్స చేశారు.

రూ .8 లక్షల ఎరువుల విక్రయాల నిలిపివేత

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని జువారి ఎరువుల దుకాణంలో సరైన పత్రాలు లేని కారణంగా రూ .8 లక్షల విలువైన ఎరువుల విక్రయాలను 21 రోజుల పాటు నిలిపేశామని ఏవో రంగనేతాజి తెలియజేశారు. పట్టణంలోని ఎరువుల దుకాణాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో సరైన ఓ ఫారంలు లేని కారణంగా దుకాణంలోని ఎరువుల అమ్మకాలను 21 రోజులు నిలిపేయడం జరిగిందన్నారు. చాగలమర్రి పట్టణంలోని ఎరువుల దుకాణ దారులు అన్ని రకాల పత్రాలు ఉంటేనే ఎరువులు విక్రయించాలన్నారు లేని పక్షంలో చర్యలు . తప్పవని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టెన్నికాయిట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కే తిమ్మారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాలలోని నూనెపల్లి మున్సిపల్ హై స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన టెన్నికాయిట్ అండర్ 17 విభాగంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సురేంద్రబాబు స్టాండ్ బై లో ,యశ్వంత్ అండర్ 14 విభాగంలో , రంజిత్, సంగీతరావు స్టాండ్ బై లో దినేష్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో తరగతి ఉపాధ్యాయులు హుస్సేనయ్య, నాగేశ్వరుడు, సుగుణ ఆర్ శ్రీపతి , ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బి రామకృష్ణయ్య, ఆర్ శివ ప్రసాద్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎస్సార్బీసీ కాలనీలోని లైఫ్ పరివర్తన సెంటర్ నందు ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లైఫ్ పరివర్తన సెంటర్ నిర్వాహకులు అబ్రహం లింకన్, స్వర్ణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామున్ చేతుల మీదుగా పౌష్టికాహారం కిట్లు, ఇరన్ సిరపులు, రక్త టానికులు, ప్రోటీన్ పౌడర్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రెడ్ కాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చైతన్యంతో ఉండాలి

మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీ సా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వం మహిళల కోసం అనేక చట్టాలు చేస్తోందని, మహిళలు చైతన్యంతో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీ సా పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారం కార్యక్రమంలో భాగంగా పొదుపు గ్రూపులో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీ సా, మున్సిపల్ కమిషనర్ సి రవి చంద్రారెడ్డి, మెప్మా పిడి ఆర్. వెంకటలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాబున్నీ సా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ చట్టం తెచ్చిందన్నారు. అత్త కోడలు శత్రువుగా మారుతున్నారని, గ్రహించకు గురవుతున్నారని ఇంటికి వచ్చిన కోడల్ని అత్త ఇబ్బంది పెడుతుందని, ఆ అత్త కూడా ఓ ఇంటి కోడలనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటికీ లింగ వివక్ష కొనసాగుతుందని, దాని అరికట్టాలన్నారు.

దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

దేవరగట్టు దర్గాలో ఎమ్మెల్యే కాటసాని ప్రత్యేక ఫాతేహాలు

ప్రజాశక్తి - బనగానపల్లె

కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవర గట్టు గ్రామం లోని ఆంగార్ వలి సాహెబ్ దర్గాలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. గురువారం అంగార్ పోలీస్ సాహెబ్ దర్గాలో పట్టణంలోని వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు కలాం దేవర గట్టు అంగార్ వలి సాహెబ్ దర్గాలో మొక్కుబడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక పాతేహల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండే వాలే సాహెబ్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ ఖాద్రీ , వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరు పాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాం మోహన్ రెడ్డి, నాయకులు జిల్లెళ్ల శంకర్ రెడ్డి,అంబటి రవి రెడ్డి, సైకిల్ షాప్ మహబూబ్ వలి, పంచాయతీరాజ్ ఇంజనీర్ గౌస్,గాజుల వలి,ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

సుద్ధమల్లకు బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

సుద్ధ మల్ల గ్రామానికి గురువారం విద్యార్థి బస్సును ప్రారంభం అయ్యింది. మండలంలోని సిద్ధమల గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ఇటీవల ఎంపీ పోచ, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పర్యటించిన సందర్భంగా సుత్తమల్ల గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆళ్లగడ్డకు పూలకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఆయన అలగడ డిపో మేనేజర్ తో మాట్లాడి సిద్ధమల్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడంతో డిసెంబర్ ఒకటో తేదీ గురువారం నుండి బస్సు గ్రామంలోకి రావడంతో విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. చెప్పిన మాట నిలబెట్టుకోవడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రైతు భరోసా అందని రైతులకు మరో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు గురువారం శారదా దేవి అన్నారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ఇంకా ఎవరైనా రైతులు అర్హత ఉండి రైతు భరోసా అందని రైతులు ఉంటే అలాంటి రైతులకు కోసం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకునే అవకాశం శుక్రవారం వరకు ఉందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకొని ఆమె తెలిపారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా పెంపొందించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ జి చైతన్య అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'రూపాంతరం, ప్రాజెక్టు, బేసిక్ లెర్నింగ్' అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యా పర్యవేక్షణాధికారి డాక్టర్ షేక్ రఫీక్, ఎంఇఒ జానకిరామ్, సిఆర్‌పిలు, ఆత్మకూర్ కొత్తపల్లి పాములపాడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని అలవరుచుకోవాలి

కాటసాని ఓబుల్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

క్రీడాకారులు గెలుపు ఓటమిని సమానంగా భావించి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పార్టీ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాటసాని ఓబుల్ రెడ్డి బనగానపల్లె సీఐ సుబ్బరాయుడులు ప్రారంభించారు. క్రీడాకారులకు మొదటి ప్రైజ్ మనీ రూ 10 వేల తానే ఇస్తాననికాటసాని ఓబుల్ రెడ్డి తెలిపారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రూప్ ఆర్గనైజర్ లు ఆస్థానం ఖమర్ అబ్బాస్,ఆత్తార్ అఖిల్ ,న్యాయవాది ఇర్ఫాన్ అబ్బాస్ హుస్సేన్,సమీర్, తౌఫిక్, కేఓఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
E-PROCUREMENT TENDER NOTICE

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist. Andhra Pradesh, State, inviting Tenders vide, Tender Notice No.
Roc No. 597/GGMP 2022-23, Dated 01-12-2022 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. works : 02 Work under GGMP 2022-23
2. Total value of works : 16.35 Lakhs under GGMP 2022-23
3. Name of works : Laying of CC Roads and Drains in Various Locations in Bethamcherla np

The Second call Bid can Download on AP e-Procurement portal from 2-12-2022 to 09-12-2022 (15:30 Hrs)

Due date for submission of bid 09-12-2022 @ (16:00Hrs)

Bid Opening Date : 09-12-2022 @ (16:30 Hrs)
Please visit **www.apeprocurement.gov.in** portal for further details.
Name & Address of the officers to Contact :
Municipal Commissioner : 9110520903
Municipal Engineer : 9493704730

MUNICIPAL COMMISSIONER
Bethamcherla Nagarpanchayat.